# <u>NSS REGULAR ACTIVITIES PHOTOS & PAPER CLIPPINGS</u>

## YOGA DAY-21-06-2025
















**BLOOD DONATION- CAMP-** 09-07-2025




**WORLD POPULATION DAY-** 11-07-2025




-

\- **HARGHAR TIRANGA-** 14-08-2025



## INDEPENDENCE DAY -15-08-2025



## CPR AWARENESS PROGRAMME- 06-09-2025




## NSS DAY- 24-09-2025



**GANDHI JAYANTHI-** 02-10-2025



**COLLEGE CAMPUS CLEAN DRIVE-** 07-10-2025






## **AWAREENESS PROGRAMME ON SUPERSTITIONS-** 29-10-2025




## **NATIONAL CANCER AWARENESS DAY-** 07-11-2025




## **MATHRU BHASHA DINOTHSAVAM-** 17-11-2025



# మాతృభాషను నిర్లక్ష్యం చేయొద్దు

★డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేఖ

జనంన్యూస్–నెల్లిమర్ల

పరభాషను నేర్చుకున్నంత మాత్రాన మాతృభాషను నిర్లక్ష్యం చేయరాదని ప్రిన్సిపాల్ కందుల రేఖ అన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ అధిపతి ఎం.రమాగీతాదేవి ఆధ్వర్యంలో శనివారం మాతృభాష దినోత్సవం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష నుడికారం గొప్పదని చెప్పారు. ఉత్తరాంధ్ర మాండలికాలు తెలుసుకోవాలని సూచించారు. ఏ భాషలో ఏ విషయం విన్నా, మాతృభాషలోకి అన్వయించుకుంటేనే వేగంగా అర్థమవుతుందన్నారు. రాతి యుగం నుంచి జ్ఞానం అభివృద్ధి చెందిందంటే భాష అభివృద్ధి కారణమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి. అప్పారావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ జయపాలరావు, అధ్యాపకులు మాధురి, బి.శుభ పాల్గొన్నారు.

# **CONSTITUTIONAL DAY-** 26-11-2025



## ఈ దేశ పౌరులందరికీ రాజ్యాంగం కొన్ని హక్కులిచ్చింది



★ వాటిని అనుభవించే స్వేచ్ఛ కూడా కల్పించింది
★ ప్రతి పౌరుడూ తమ హక్కులేంటో తెలుసుకోవాలి
★ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేఖ

జనం న్యూస్ –నెల్లిమర్ల

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. రిక్వెస్టింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా, విద్యార్థులు మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న ప్రిన్సిపాల్ కందుల రేఖ మాట్లాడుతూ.. పౌరులందరికీ ప్రత్యేకంగా కొన్ని హక్కులు ఉన్నాయన్నారు. అంతేగాకుండా భారత రాజ్యాంగం పౌరులకు ప్రత్యేకంగా ప్రాథమిక హక్కులను ప్రసాదించిందని చెప్పారు. పౌరులంతా తమ హక్కులను స్వేచ్ఛగా అనుభవించవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. అప్పారావు, పొలిటిక్స్ విభాగాధిపతి దుర్గ, చరిత్ర విభాగాధిపతి ఆర్. ఉమామహేశ్వర రావు, డాక్టర్. రమా గీతాదేవి, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# **GURAJADA VARDHANTHI-** 30-11-2025



1

## గురజాడ రచనలు నేటికీ మార్గదర్శకం

**సాహితీ స్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి**

ప్రజాశక్తి–విజయనగరంటౌన్, నెల్లిమర్ల

మహాకవి, సామాజిక సంస్కర్త గురజాడ వెంకట అప్పారావు రచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సాహితీస్రవంతి రాష్ట్ర గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి అన్నారు. గురజాడ వర్ధంతి సందర్భంగా శనివారం జెఎన్‌టియు జివి, నెల్లిమర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించారు. గురజాడ చిత్రపటాలకు నివాళులు అర్పించి, ఆధునిక సమాజానికి ఆయన రచనలు అందించిన శాశ్వత విలువలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలకపల్లి రవి మాట్లాడుతూ గురజాడ సాహిత్యంలోని మానవతా భావాలు, ప్రగతిశీల ఆలోచనలు, సమాజంపై వాటి ప్రభావం గురించి వివరించారు. ముఖ్యంగా స్త్రీ విద్య ప్రాధాన్యం, సామాజిక బాధ్యత, మానవత వంటి గురజాడ ప్రబోధాలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. నేడు సమాజంలో కనిపిస్తున్న అనేక సానుకూల మార్పులు గురజాడ లాంటి సాహిత్య మహనీయుల దూరదృష్టి వల్లేనని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలకపల్లి రవిని, సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్‌ను సన్మానించారు. జెఎన్‌టియుజివి తెలుగు సాహితీ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాల్లో రిజిస్ట్రార్ ఇన్‌ఛార్జి ప్రొఫెసర్ ఎస్‌కె వల్లి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.జె. నాగరాజు, ప్రముఖ న్యాయవాది ఎస్‌ఎస్‌ఎస్‌ఎస్. రాజు, మాజీ వీసీ డాక్టర్ డి. రాజ్యలక్ష్మి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రేఖ, ఐ.క్యూ.ఎ.సి కోఆర్డినేటర్ డాక్టర్ జివిఎస్ జయపాలరావు, అధ్యాపకులు డాక్టర్ ఎం. హేమ, డాక్టర్ జి. అప్పలనాయుడు, ఎస్. వెంకటేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలకపల్లి రవిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

**కవులకు సత్కారం**


విజయనగరం టౌన్ : మహాకవి గురజాడ అప్పారావు వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక గురజాడ పాఠశాలలో ముగ్గురు ప్రజాకవులు మల్లిపురం జగదీష్, పక్కి రవీంద్ర, గంట్రేటి శ్రీనివాసరావులను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎంవిఆర్. కృష్ణాజీ మాట్లాడుతూ సత్కారాన్ని పొందిన ఈ ముగ్గురు కవులు ప్రజాసమస్యలపై ప్రత్యేకంగా గిరిజన వర్గాల సమస్యలపై అనేక రచనలు చేసి మన ఉత్తరాంధ్రలో పేరు సంపాదించారని అన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.స్వరూప, రచయిత ఎస్‌కె బాబు, పాఠశాల హెచ్‌ఎం వూడి శేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# **AIDS DAY-** 01-12-2025






**WORLD HUMAN RIGHTS DAY-** 10-12-2025






## ప్రతి ఒక్కరూ మానవ హక్కులను కాపాడాలి

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ మానవ హక్కులను కాపాడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కందుల సురేఖ అన్నారు. బుధవారం నెల్లిమర్లలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. హక్కుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. కళాశాల ఆవరణలో మానవహారంగా ఏర్పడ్డారు.

మానవహారంగా విద్యార్థులు, అధ్యాపకులు

# **POTTU SREERAMULU VARDHANTHI-** 15-12-2025

సూర్య www.suryaa.com 19 వ వసంతంలోకి ... ఉత్తరాంధ్ర విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం
మంగళవారం 16-12-2025 పేజీలు : 23

## ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం

– ప్రిన్సిపాల్ కందుల రేఖ



**నెల్లిమర్ల, డిసెంబరు 15, మేజర్ న్యూస్ :** తెలుగు మాట్లాడే ప్రజలు కోసం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఎర్పాటు చేయాలని ఆమరణ దీక్ష చేసి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని ప్రిన్సిపాల్ కందుల రేఖ పేర్కొన్నారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం పొట్టి శ్రీరాములు 58 రోజులు ఆమరణ దీక్ష చేసి మరణించారని చెప్పారు. ఆయన ప్రాణ త్యాగఫలితంగానే డిసెంబరు 15, 1953లో దేశంలో మొట్టమొదటి భాషప్రాతిపదికన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిం దని చెప్పారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ జైపాల్ రావు, వైస్ ప్రిన్సిపాల్ డి అప్పారావు, అధ్యాపకులు రమాగీతా దేవి, మాధురి, శ్రీనివాసరావు, రాఘవ, గేదెల సుశీల పాల్గొన్నారు.

# **NATIONAL CONSUMERDAY-** 24-12-2025

ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం

2

## డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం

ప్రజాశక్తి– నెల్లిమర్ల

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వాణిజ్య విభాగం అధిపతి ఎటిఎస్ నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా కన్స్యూమర్ కమిషన్ మెంబర్, జడ్జి బి.శ్రీదేవి హాజరై మాట్లాడారు. డిజిటల్ మోసాలు గురించి, డిజటిల్ న్యాయపాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం గురించి, వినియోగదారుల హక్కుల గురించి విద్యార్థులకు వివరించారు. వస్తువలకు ఐఎస్ఐ మార్కు ఉండాలని, బంగారానికి హాల్ మార్క్ ఉండాలని, ఆహార ఉత్పత్తులకు ఎఫ్‌పిఒ మార్క్ ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల రేఖ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. అప్పారావు, ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ జివిఎస్ జైపాల్‌రావు, అకడమిక్ కోఆర్డినేటర్ పి. రూపవాణి, అధ్యాపకులు లక్ష్మణరావు, కస్తూరి, ఎం.రమణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

**నెల్లిమర్ల:** వినియోగదారుల హక్కులపై అవగాహన కలిగి ఉండడం అవసరమని వినియోగదారుల కమిషన్ సభ్యులు, జడ్జి బి.శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కులపై సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై, ప్రసంగించారు. తొలుత డిజిటల్ మోసాలు, మూడంచెల చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వస్తువులకు ఐఎస్ఐ మార్క్, బంగారానికి హాల్‌మార్క్, ఆహార ఉత్పత్తులకు ఎఫ్‌పీవో మార్క్ ఉండాలని, వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు అవి ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ఆయా మార్క్‌లు ఉన్న వాటిని కొనుగోలు చేసి కూడా మోసపోతే వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి, న్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కందుల రేఖ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి శ్రీదేవి

## **SANKRATHI SAMBARALU-** 08-01-2026



సూర్య
www.suryaa.com
19వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శుక్రవారం 09-01-2026 పేజీలు : 20

### డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**నెల్లిమర్ల, జనవరి 8, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వేడుకగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాలకు హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థుణులు ముగ్గులు వేశారు. అలాగే కళాశాలలో ప్రాంగణంలో భోగిపంట వేశారు. రైతులు పండించిన పంట సంక్రాంతికల్లా ఇంటికి చేరుతుందని ఈ సందర్భంగా పండగ నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ కందుల రేఖ వెల్లడించారు. సంక్రాంతి పండగను మూడు రోజులు పాటు నిర్వహిస్తారని తెలిపారు. మొదటి రోజు భోగి మంట వేస్తారు. రెండో రోజు సంక్రాంతి పొంగలి, పిండివంటలతో పితృదేవతలు, దేవుళ్లను పూజిస్తారు. మూడో రోజు కనుమ సందర్భంగా గోవులను పూజిస్తారని చెప్పారు.

## **NATIONAL VOTERS DAY-** 25-01-2026



# **REPUBLIC DAY-** 26-01-2026



# **WORLD CANCER DAY-**04-02-2026



# **MEDICAL CAMP-** 11-02-2026



## ఆరోగ్యం పట్ల అందరూ అవగాహనతో మెలగాలి

– వైస్ ప్రిన్సిపాల్ డా. అప్పారావు

విజయనగరం, ఫిబ్రవరి 12 (గోదావరి ప్రతినిధి)

విజయనగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కళాశాల మహిళాసాధికారత విభాగం, ఎం.ఆర్. లేడీస్ రిక్రియేషన్ & వెల్ఫేర్ క్లబ్ వారి సంయుక్త నిర్వహణలో మెడికల్ క్యాంపు నిర్వహించారు . ఈ సందర్భంగా జరిగిన ఆరోగ్య అవగాహనా సదస్సు కు అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. డి అప్పారావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వ కాలం దంత సమస్యలు, కంటి సమస్యలు తక్కువ ఉండేవని, ఈ రోజుల్లో ఎక్కువయ్యాయి వంటి సమస్యలు శరీరం మొత్తం మీద చూపిస్తాయి అలాగే ఒకప్పుడు వంద ఏళ్ళ వారికి కళ్ళు బాగా కనిపించేవి. నేడుచిన్న వయసు వారికి సమస్యలు వస్తున్నాయన్నారు. ఏం. ఆర్ లేడీస్ రిక్రియేషన్ & వెల్ఫేర్ క్లబ్ ఫైనాన్స్ సెక్రటరీ శ్రీమతి బి. సూర్యాలక్ష్మి మాట్లాడుతూ చదువు తో పాటూ సేవాభావాన్ని అలవరచు కోవాలన్నారు.

వి డెంటల్ మల్టి స్పెషాలిటీ కాస్మెటిక్ & ఇంప్లాంట్ సెంటర్ డైరెక్టర్ కె.ఎం.కె.రమేష్, డాక్టర్ వి. స్వర్ణలత నోటి పరిశుభ్రత, దంత పరిరక్షణ మీద అవగాహన కల్పించారు. పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య బృందం కంటి పరీక్షలు నిర్వహించారు.

వి డెంటల్ డైరెక్టర్ రమేష్ మాట్లాడుతూ దేహం అనే దేవాలయానికి నోరు ముఖద్వారం అని, నోటి ఆరోగ్యమే దేహ ఆరోగ్యం అని, పంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. డాక్టర్ స్వర్ణ లత పంటి సంరక్షణ విధానాలు తెలియపర్చారు.

సీనియర్ అధ్యాపకులు డా. రూప వాణి మాట్లాడుతూ పంటికి హృదయానికి సంబంధం ఉందని హృదయ రక్షణ పంటి సంరక్షణ ఆరోగ్యం మీద ఆధారపడి ఉందన్నారు.

కళాశాల మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డా.పి. జయలక్ష్మి ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా వ్యవహరించారు. మహిళా సాధికారత విభాగం సభ్యులు డా. ఎం.రమా గీతా దేవి, జి.సుశీల, ఈ.దుర్గాదేవి, సీనియర్ అధ్యాపకులు ఆర్.ఉమామహేశ్వర్ రావు, సత్యనారాయణ, రాఘవస్వామి, రవి, శ్రీమతి సుభాషిణి ఇతర అధ్యాపకులు, పుష్పగిరి కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భీమ్ శంకర్ పాల్గొన్నారు. అనంతరం 150 మంది విద్యార్థులకు, సిబ్బందికి పంటి, కంటి పరీక్షలు నిర్వహించారు. వీ డెంటల్ డైరెక్టర్ కె.ఎం.కె. రమేష్ ఆరోగ్యవంతమైన పళ్ళు కలిగిన విద్యార్థులకు బెస్ట్ స్మైల్ అవార్డు సర్టిఫికెట్లు అందజేశారు.

**NATIONAL SCIENCE DAY-**28-02-2026




**WORLD WOMENS DAY-**03-08-2026

